వైభవంగా లక్ష్మీనరసింహస్వామి నిత్య తిరుకల్యాణం


నిత్య తిరుకల్యాణోత్సవం నిర్వహిస్తున్న అర్చకులు

యాదగిరిగుట్ట, ఆగస్టు 31: యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో శనివారం స్వామి, అమ్మవార్ల నిత్య తిరు కల్యాణోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ప్రధానాలయ మొదటి ప్రాకార మండపంలో సుదర్శన నార సింహహోమం జరిపిన అర్చ కులు ఉత్సవమూర్తులను దివ్య మనోహరంగా అలంకరించి కల్యాణోత్సవ సేవను జరిపారు. కల్యాణ మండపంలో స్వామి, అమ్మవార్లను వేంచేపు చేసి కల్యాణ తంతును చేపట్టారు. తెల్లవారు జామునే ఆలయాన్ని తెరిచిన అర్చకులు సుప్రభాతంతో స్వయంభూ నారసింహస్వా మిని మేల్కొలిపారు. అనంతరం తిరువారా ధన జరిపి, ఉదయం ఆరగింపు చేపట్టారు. ప్రధానాలయంలో స్వామి, అమ్మవార్లకు నిజాభిషేకం జరిపారు. స్వామివారికి తులసీ సహస్రనామార్చన, అమ్మవారికి కుంకుమా ర్చన, ఆంజనేయస్వామికి సహస్రనామార్చన చేపట్టి భక్తులకు స్వామి, అమ్మవార్ల దర్శన భాగ్యం కల్పించారు. పాతగుట్ట స్వామివారికి నిత్యారాధనలు వైభవంగా సాగాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు దర్శ నాలు కొనసాగాయి. 18వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు ఆలయ అధి కారులు వెల్లడించారు. అన్ని విభాగాలను కలుపుకొని స్వామివారి ఖజానాకు రూ. 47,29,156 ఆదాయం సమకూరిందని ఆలయ అనువంశిక ధర్మకర్త బి. నరసింహ మూర్తి, ఈఓ భాస్కర్‌రావు తెలిపారు.

రైతులకు సేవ చేయడం గొప్ప వరం

- జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్

మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్

యాదగిరిగుట్ట, ఆగస్టు 31: రైతులకు సేవ చేయడం గొప్ప వరమని జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్ అన్నారు. బదిలీపై వెళ్లిన యాదగిరిగుట్ట ఏడీఏ, ఏఓలు , ఏఈఓలను శనివారం మండలంలోని మాసాయిపేట గ్రామ రైతు వేదికలో ఘనంగా సన్మానించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడీఏ పద్మావ తితో పాటు ఏఓలు రైతులకు అందించిన సేవ లను కొనియాడారు. అనంతరం బదిలీపై వెళ్లిన రాజాపేట ఏఓ మాధవి, మోటకొం డూర్ ఏఓ సుబ్బారు సుజాత, యాదగిరి గుట్ట ఏఓ రాజేశ్, తుర్కపల్లి ఏఓ దుర్గేశ్వరిని శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్ర మంలో ఏడీఏ శాంతి నిర్మల, ఏఓ సుధా రాణి, తుర్కపల్లి ఏఓ ఉమ, ఏఈఓ ప్రణయ్ రెడ్డి, సీడ్ అండ్ ఫర్టిలైజర్ షాపు యజమా నుల జిల్లా కార్యదర్శి సతీశ్ పాల్గొన్నారు.

వివరాలు నమోదు చేయించాలి

రామన్నపేట : రుణమాఫీ కాని రైతులు విధిగా తమ కుటుంబ సభ్యుల వివరాలను నమోదు చేయించుకోవాలని జిల్లా వ్యవ సాయ అధికారి గోపాల్ సూచించారు. మండలంలోని నీర్నెముల గ్రామంలో రుణ మాఫీ కాని రైతుల వివరాల నమోదును ఆయన పరిశీలించారు. మండల వ్యవసాయ అధికారి ఎజాజ్ అలీఖాన్, ఏఈఓలు శ్రీని వాస్, ఎం. కిరణ్, రైతులు పాల్గొన్నారు.

ప్రజలకు అందుబాటులో మున్సిపల్ ప్రత్యేక బృందాలు

- మున్సిపల్ చైర్‌పర్సన్ సుధ

సిబ్బందితో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ సుధ

యాదగిరిగుట్ట, ఆగస్టు 31: తుపాను కారణంగా కురుస్తున్న వర్షాలతో ప్రజ లు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు మున్సిపాలిటీ సిబ్బందితో ప్రత్యేక బృందా లను సిద్ధంగా ఉంచినట్లు మున్సిపల్ చైర్‌ప ర్సన్ ఎరుకల సుధ తెలిపారు. శనివారం మున్సిపాలిటీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. మరో మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ హెచ్చరి కల నేపథ్యంలో శానిటేషన్, విద్యుత్ విభాగం, తాగునీటి సరఫరా విభాగాలకు చెందిన సిబ్బంది పట్టణ ప్రజలకు అందుబా టులో ఉంటారన్నారు. వరద నీరు ఇండ్లలోకి చేరడం, కాలనీరోడ్లపై నీరు చేరడం, ఇండ్లు కూలిపోవడం, విద్యుత్ వైర్లు కింద పడిపో వడం వంటి సమస్యలు తలెత్తినప్పుడు వెంటనే మున్సిపల్ సిబ్బందికి, లేదా వార్డు కౌన్సిలర్‌కు సమాచారం అందించాలని ప్రజ లకు సూచించారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ఆజయ్ కుమార్‌రెడ్డి, పాలకవర్గం, సిబ్బంది పాల్గొన్నారు.

బస్వాపురం భూ నిర్వాసితులకు పరిహారం అందించాలి

- సీపీఎం రాష్ట్ర నాయకుడు కొండమడుగు నర్సింహ

సమావేశంలో మాట్లాడుతున్న కొండమడుగు నర్సింహ

భువనగిరి కలెక్టరేట్, ఆగస్టు 31 : జిల్లాలోని 10 మండలాల్లో 1.88 లక్షల ఎకరాలకు సాగు నీరు అందించే బస్వా పురం రిజర్వాయర్‌ను తక్ష ణమే పూర్తి చేసి, నిర్వాసి తులకు వెంటనే పరిహారం అందించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం స్థానిక సుందర య్యభవన్‌లో నిర్వహించిన పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. తీవ్ర వర్షాభావ, కరువు పీడిత ప్రాంతమైన జిల్లాను సస్యశ్యామలం చేసేందుకు గత ప్రభుత్వం ప్రారంభించిన బస్వాపురం రిజ ర్వాయర్‌ను ఎందుకు పూర్తి చేయడం లేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించి, ప్రాజెక్టు నిర్మాణానికి నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పార్టీ కార్యదర్శి వర్గ సభ్యురాలు కొండమడుగు నాగమణి అధ్యక్షతన జరిగిన సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ, నాయకులు పల్లెర్ల అంజయ్య, ఏదునూరి మల్లేశం, కొండా అశోక్, సిలివేరు ఎల్లయ్య, పాండాల మైసయ్య, ఎల్లయ్య పాల్గొన్నారు.

దివ్యాంగుల పింఛన్‌లో కేంద్ర ప్రభుత్వ వాటా పెంచాలి

దివ్యాంగుల హక్కుల జాతీయవేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి ఉపేందర్

సమావేశంలో మాట్లాడుతున్న ఉపేందర్

భూదాన్‌పోచంపల్లి, ఆగస్టు 31 : దివ్యాంగుల పింఛ న్‌లో కేంద్ర ప్రభుత్వ వాటాను రూ.5వేలకు పెంచాలని దివ్యాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ డిమాండ్ చేశారు. శనివారం మండ లంలోని పిలాయిపల్లి గ్రామంలో నిర్వహించిన సంఘం సమావేశం లో ఆయన మాట్లా డారు. కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తీసుకువచ్చి ప్రజలపై భారం మోపుతూ సంపన్నులకు రాయితీలు ఇస్తున్నదన్నారు. దేశంలో తిండి లేక 10 కోట్ల మంది అల్లాడుతుంటే కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీల్లో భాగంగా దివ్యాంగుల పింఛన్‌ను రూ.6వే లకు పెంచాలని డిమాండ్ చేశారు. సమావే శంలో వేదిక గ్రామ కమిటీ అధ్యక్షుడు కాసుల మల్లేశం, ఉపాధ్యక్షురాలు జుర్రి పద్మ, ప్రధాన కార్యదర్శి ఆముదాల సుజాత, సహాయ కార్యదర్శి సురేశ్, సభ్యులు పాల్గొన్నారు.

అభినవ యూత్ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక

భూదాన్‌పోచంపల్లి, ఆగస్టు 31 : పట్టణ కేంద్రంలోని అభినవ యూత్ అసోసియేషన్ కొత్త కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా జోగు రవీందర్, ఉపాధ్య క్షుడిగా సుంకి సాయికుమార్, ప్రధాన కార్యదర్శిగా వేముల నరేశ్, సహాయ కార్యదర్శులుగా మహేశ్వరం ప్రసాద్, కొయ్యడ లింగస్వామి, కోశాధికారిగా వల్లాల బాలరాజు, క్రీడల కార్యద ర్శులుగా గుజ్జా పద్మరుషి, సిద్దుల దయాకర్, సాంస్కృతిక కార్యదర్శులుగా గుండు శ్రీధర్, బిజ్జ బాలకృష్ణ, సభ్యులుగా వర్కాల గణేశ్‌కుమార్, గంజి నరసింహ, విడం పవన్‌కుమార్, గుమ్మడి రమేశ్, రచ్చ శేఖర్, జోగు లక్ష్మీనారాయణ, గంజి చంద్రశేఖర్, కారంపూడి బాలాజీ ఎన్నికయ్యారు.

ఆహార పదార్థాల నాణ్యతపై దృష్టి సారించాలి

- జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి

సమావేశంలో మాట్లాడుతున్న కృష్ణవేణి

భువనగిరి కలెక్టరేట్, ఆగస్టు 31 : అంగన్ వాడీ కేంద్రాలకు సరఫరా అయ్యే ఆహార పదా ర్థాల నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి సిబ్బందికి సూచించారు. శనివారం నందనం, బొల్లేపల్లి, చీకటిమామిడి సెక్టార్ల పరిధిలోని అంగన్‌వాడీ టీచర్లతో పట్టణంలో నిర్వహించిన సమావే శంలో ఆమె మాట్లాడారు. అంగన్‌వాడీ కేంద్రా నికి సరఫరా అయ్యే పాలు, గుడ్లు, పప్పు మొదలైన ఆహార పదార్థాలను జాగ్రత్తగా పరి శీలించిన అనంతరమే తీసుకోవాలన్నారు. కేంద్రాలల్లో ప్రతిరోజు ఆహార పదార్థాలను పరి శీలించి ఏవైనా పాడైపోయినవి ఉంటే పారవే యాలని సూచించారు. ప్రతిరోజు గర్భిణులు, బాలింతల, చిన్నారులకు అంగన్‌వాడీ కేంద్రం లోనే ఆహారాన్ని వండి అందించాలన్నారు. మూడు సంవత్సరాలలోపు పిల్లలకు టేక్ హోమ్ రేషన్ ఇచ్చే సమయంలోనూ చెక్ చేసి మరీ ఇవ్వాలని సూచించారు. సెప్టెం బర్ 1 నుంచి 30 వరకు పోషణ మాసం కార్యక్రమాలను నిర్వ హించి, ప్రజలకు అవ గాహన కల్పించాలని సూచించారు. సమావే శంలో భువనగిరి సీడీ పీఓ శైలజ, సూపర్‌వై జర్లు నర్మద, ఊర్మిళ, పోషణ్ అభియాన్ జిల్లా కోఆర్డినేటర్ రజాక్, జిల్లా మిషన్ కోఆర్డినేటర్ హర్ష పాల్గొన్నారు.

జిట్టా కోలుకోవాలని నేడు పాదయాత్ర

భువనగిరికలెక్టరేట్, ఆగస్టు 31 : బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు జిట్టా బాలకృష్ణారెడ్డి కోలుకోవాలని ఆదివారం ఉదయం స్థానిక రేణుకా ఎల్లమ్మ ఆలయం నుంచి యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయం వరకు పాదయాత్ర చేపట్టనున్నట్లు జిట్టా అభిమానుల సంఘం నాయ కుడు జిట్టా మధుసూదన్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అనా రోగ్యంతో బాధపడుతూ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న తెలంగాణ ఉద్యమ నాయకుడు జిట్టా సంపూర్ణ ఆరోగ్యంతో త్వరగా కోలుకోవాలని కోరుతూ చేపడుతున్న పాదయాత్ర ఉదయం 8గంటలకు ప్రారంభమ వుతుందని పేర్కొన్నారు. పాదయాత్రలో జిట్టా అభిమానులు, తెలంగాణ ఉద్యమ నాయకులు పాల్గొననున్నట్లు తెలిపారు.

మల్లికార్జున ఆలయంలో ప్రత్యేక పూజలు

బీబీనగర్, ఆగస్టు 31 : మండల కేంద్రంలోని పెద్ద చెరువు ఆవర ణలో నిర్మించిన ఆలయంలో కేతమ్మ భ్రమరాంభ మల్లికార్జునస్వామి, శివలింగం, నంది, గణపతి, ఎల్లమ్మ విగ్రహాలతో పాటు ధ్వజస్తంభ ప్రతి ష్ఠోత్సవాలు కొనసాగుతున్నాయి. అందులో భాగంగా శనివారం అర్చ కుడు ఆంజనేయశర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ బింగి అచ్చయ్య మాట్లాడుతూ సెప్టెం బర్ 2న మల్లికార్జున, ఎల్లమ్మ కల్యాణం నిర్వహించనున్నట్లు తెలిపారు.

పలు కోర్సుల్లో ఉచిత శిక్షణకు దరఖాస్తులు

భూదాన్‌పోచంపల్లి, ఆగస్టు 31 : మండలంలోని జలాల్‌పూర్ గ్రామంలోని స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థలో మేధా చారి టబుల్ ట్రస్ట్ సహకారంతో పలు అంశాల్లో నిర్వహించే ఉచిత శిక్ష ణకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు సంస్థ ఇన్‌చార్జి డైరెక్టర్ పి.ఎస్.ఎస్.ఆర్. లక్ష్మి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎలక్ట్రీ షియన్ (డొమెస్టిక్), సోలార్ సిస్టం ఇన్‌స్టాలేషన్, సర్వీస్ (ఐటీఐ డిప్లొమా), కంప్యూటర్ హార్డ్‌వేర్, పెల్‌ఫోన్, ఎలక్ట్రానిక్ వస్తువుల రిపే రింగ్, సీసీటీవీ టెక్నీషియన్ (పదవ తరగతి పాస్) టైలరింగ్, ఎంబ్రాయిడరీ, జర్దోజి, క్విల్ట్స్, బ్యాగ్స్ మేకింగ్ (8వ తరగతి పాస్) కోర్సుల్లో ఆరు నెలల పాటు శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. అర్హత, ఆసక్తిగల అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లు, జిరాక్స్ సెట్, పాస్ ఫొటోలు, ఆధార్ కార్డ్, ఆదాయ ధ్రువీకరణ పత్రాలతో సెప్టెంబర్ 9న ఉదయం 10 గంటలకు స్వామి రామానంద గ్రామీణ సంస్థలో జరిగే ఇంటర్వ్యూలకు హాజరు కావాలని సూచించారు. ఉచిత శిక్ష ణతో పాటు హాస్టల్ వసతి కల్పిస్తున్నామని, శిక్షణ పూర్తయిన తర్వాత ఉద్యోగ అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు.

వివరాలకు సెల్ : 9133908000, 9133908111, 9133908222, 9948466111 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

రెండు తలలతో కూడిన బర్రెదూడ

రెండు తలలతో పుట్టిన బర్రెదూడ

భూదాన్‌పోచంపల్లి, ఆగస్ట్ 31 : మండ లంలోని ఇంద్రియాల గ్రామానికి చెందిన పెద్దిరెడ్డి బుచ్చయ్య బర్రె శనివారం రెండు తలలు, ఆరు కాళ్లతో కూడిన దూడకు జన్మ నిచ్చింది. పశు వైద్య సిబ్బంది జమీల్, శ్యామ్ ఐదు గంటల పాటు శ్రమించి బర్రె దూడను బయటికి తీశారు. పుట్టిన కొద్దిసేపటికే దూడ మృతి చెందినట్లు రైతు తెలిపాడు.

రేణుకా ఎల్లమ్మ కల్యాణం

భూదాన్‌పోచంపల్లి, ఆగస్టు 31 : మున్సి పాలిటీ పరిధిలోని రాజీవ్‌నగర్ కాలనీలో ఉన్న రేణుకా ఎల్లమ్మ ఆలయ వార్షికోత్స వంలో భాగంగా శనివారం దేవీ కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి బియ్యవ పోసి మొక్కులు చెల్లించుకున్నారు. అనం తరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్ర మంలో ఆలయ కమిటీ సభ్యులు, రాజీవ్‌న గర్‌కాలనీ వాసులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

రాజాపేట, ఆగస్టు 31 : మండల కేంద్రా నికి చెందిన కోయ మల్లికార్జున్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్నాడు. మల్లికార్జున్ నిరుపేద కావ డంతో వైద్య చికిత్స కోసం ఇబ్బందులు పడు తున్నాడు. దాంతో కొంత మంది గ్రామస్తులు రూ.46 వేలను సేకరించి శనివారం బాధిత కుటుంబ సభ్యులకు అందించారు. కార్యక్ర మంలో కోయ మల్లికార్జున్, చెల్మపల్లి లక్ష్మణ్, ఎర్రగోకుల జశ్వంత్, సిద్దేశ్వర్, ఉపేందర్, శంకర్, కరుణాకర్, బాలరాజు పాల్గొన్నారు.

రైలు కిందపడి యువతి ఆత్మహత్య

వలిగొండ, ఆగస్టు31: రైలు కిందపడి యువతి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన వలి గొండ రామన్నపేట మండలాల మధ్య శుక్ర వారం రాత్రి చోటు చేసుకుంది. రైల్వే పోలీ సులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలం లోని గొల్నెపల్లి గ్రామానికి చెందిన మైత్రీ పూజ(23) చిన్నప్పుడే తల్లి దండ్రులు చని పోవడంతో అమ్మమ్మ ఆమెను పెంచి పెద్ద చేసింది. రెండేండ్ల క్రితం అమ్మమ్మ కూడా మృతి చెందడంతో ఒంటరిగా ఉంటున్నది. ఒంటరి జీవితంతో విరక్తి చెంది శుక్రవారం రాత్రి గుర్తు తెలియని రైలు కిందపడి ఆత్మ హత్య చేసుకున్నట్లు రైల్వే గ్యాంగ్ మెన్ రైల్వే పోలీసులకు సమాచారం అందించాడు. దాంతో శనివారం రైల్వే పోలీసులు మృతదే హాన్ని పోస్టు మార్టం నిమిత్తం నల్లగొండ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. పూజ బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే హెడ్ కానిస్టే బుల్ రజిత తెలిపారు.

బెల్టు షాపులపై పోలీసుల దాడులు

చౌటుప్పల్‌రూరల్,ఆగస్టు 31: చౌటు ప్పల్ మండలంలోని అంకిరెడ్డిగూడెం, లింగోజిగూడెం గ్రామాల పరిధిలోని బెల్టుషా పులపై శనివారం పోలీసులు దాడులు నిర్వ హించారు. లింగోజిగూడెం గ్రామంలోని పోలేపల్లి భాస్కర్‌కు చెందిన కిరాణాషాపులో 10లీటర్ల మద్యం బాటిళ్లు, అంకిరెడ్డిగూడెం గ్రామంలోని వలందాసు వెంకటేశం హోటల్లో ఏడు లీటర్ల మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకొని, షాపులను సీజ్ చేసినట్లు చౌటుప్పల్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ మన్మథకు మార్ తెలిపారు.

ఎమ్మెల్యేను అవమానించిన పోలీసులపై చర్యలు తీసుకోవాలి

- మున్సిపల్ మాజీ చైర్మన్ జహంగీర్

నిరసన తెలుపుతున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

భువనగిరికలెక్టరేట్, ఆగస్టు 31 : ఎమ్మెల్యే వేముల వీరేశాన్ని అవ మానించిన పోలీస్ అధికారులపై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు దుబ్బ రామకృష్ణమాదిగ డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని బాబూ జగ్జీవ న్‌రాం విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ ఆధ్వ ర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. శుక్రవారం నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి స్వాగతం పలికేందుకు హెలీప్యాడ్ వద్దకు వెళ్తున్న నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశాన్ని పోలీసులు గుర్తు పట్టకపోవడం సిగ్గుచేట న్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్‌మాదిగ, ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దీనా వత్ రాజేశ్‌నాయక్, కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు హరిప్రసాద్, నాయకులు శివశం కర్‌మాదిగ, రాజునాయక్, జగదీశ్వర్, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

శ్రీకృష్ణుడి విగ్రహాన్ని ఊరేగిస్తున్న భక్తులు

భువనగిరి కలెక్టరేట్, ఆగస్టు 31 : త్రైత సిద్ధాంత ప్రబోధ సేవాస మితి, ఇందూ జ్ఞానవేదిక, భువన గిరి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శని వారం మండలంలోని హన్మాపురం గ్రామంలో కృష్ణాష్టమి వేడుకలు వైభ వంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా శ్రీకృష్ణుడి విగ్రహ ఊరేగిం పును కోలాటాలు, డప్పు వాయి ద్యాలు, భజన బృందం విన్యాసాల మధ్య నిర్వహించారు. కార్యక్ర మంలో ఉత్సవ సమితి సభ్యులు బుచ్చిబాబు, దేవేంద్ర, ధనలక్ష్మి, జయమ్మ, సార్వారి, సాయి కుమార్, రాజశేఖర్, నారాయణ, బాలమ్మ, కృష్ణ, వెంకటేశ్, నరసింహ, భక్తులు పాల్గొన్నారు.

అర్హులందరికీ రుణమాఫీ అందేలా చర్యలు

- ఏడీఏ శాంతానిర్మల

రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్న ఏడీఏ

బొమ్మలరామారం, ఆగస్టు 31 : అర్హులైన రైతులందరికీ రుణమాఫీ అందేలా చర్యలు తీసుకుంటామని యాదగిరి గుట్ట ఏడీఏ శాంతానిర్మల అన్నారు. శనివారం మండల కేంద్రంలోని రైతువేదిక వద్ద రేషన్‌కార్డు కార్డులేని రైతు కుటుంబ సభ్యుల నిర్ధారణ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. రుణమాఫీ కాని రైతులందరూ తమకు సంబం ధించిన వివరాలను అధికారులకు తెలుపా లని, ఆప్ ద్వారా కుటుంబ సభ్యుల వివరా లను నమోదు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి దుర్గేశ్వరి, ఏఈఓలు వెంకటేశ్, మౌనిక, రాజ శేఖర్, రైతులు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

- ఏడీపీహెచ్ఓ డాక్టర్ మనోహర్


రిజిస్టర్‌ను తనిఖీ చేస్తున్న ఏడీపీహెచ్ఓ మనోహర్

మోత్కూరు, ఆగస్టు 31: ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని ఏడీపీహె చ్ఓ డాక్టర్ మనోహర్ ఆదేశిం చారు. శనివారం మోత్కూరు పీహెచ్‌సీని ఆయన తనిఖీ చేశారు. ఉద్యోగుల హాజరు, మెడికల్ సామగ్రి, ల్యాబ్‌ను పరిశీలించారు. గ్రామాల్లో ప్రజలకు అందిస్తున్న సేవలపై ఆరా తీశారు. ఉద్యోగులు విధుల పట్ల అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

'గ్రామ పంచాయతీ కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి'

వలిగొండ, ఆగస్టు 31 : గ్రామ పంచాయతీ కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పైళ్ల గణపతిరెడ్డి కోరారు. శనివారం మండలంలోని మల్లేపల్లి గ్రామానికి చెందిన పల్లెర్ల మారయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఆయన గ్రామానికి వెళ్లి కార్మికుడి మృతదే హాన్ని సందర్శించి నివాళులర్పించారు. ప్రతి కార్మికుడికి రూ.5 లక్షల బీమా సౌకర్యం కల్పించాలని, కార్మికులకు కనీస వేతనంగా రూ.21 వేల వేతనం అందించాలని. మృతి చెందిన కార్మికుల అంత్యక్రియలకు రూ.30 వేల సాయం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆయన వెంట పొట్ట యాదయ్య, బందెల భిక్షం, మధు, లలిత, రాములు, ఎల్లయ్య ఉన్నారు.

మృతుడి కుటుంబానికి వర్కట్‌పల్లి పీహె చ్‌సీ వైద్యురాలు డాక్టర్ జ్యోతి రూ.10 వేల ఆర్థికసాయం అందించారు.

యాదగిరికొండపైన కురుస్తున్న వర్షం

యాదగిరిగుట్టలో భారీ వర్షం

భూదాన్‌పోచంపల్లి : హస్తినాపురం కాలనీలో రోడ్డుపై నిలిచిన నీరు

యాదగిరిగుట్ట, ఆగస్టు 31: బంగాళా ఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభా వంతో శనివారం యాదగిరిగుట్ట మండల వ్యాప్తంగా భారీ వర్షం కురిసింది. ఉదయం నుంచి రాత్రి వరకు వర్షం కురి యడంతో రోడ్లన్నీ జలమయమ య్యాయి. స్వామివారిని దర్శించుకునేం దుకు వచ్చే భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

పలు మండలాల్లో వర్షం

భూదాన్‌పోచంపల్లి : మండల వ్యాప్తంగా శనివారం మోస్తరు వర్షం కురి సింది. దాంతో లోతట్టు ప్రాంతాలు జల మయమయ్యాయి. పట్టణ కేంద్రంలోని హస్తినాపురం కాలనీలో రోడ్డుపై నీరు నిలి చింది. దాంతో కాలనీవాసులు ఇబ్బందులు పడ్డారు. స్థానిక కెనరా బ్యాంక్ సమీపంలో రహదారిపై నీరు నిల్వడంతో వాహనదారులు ఇబ్బందులకు గురయ్యారు.

ఆత్మకూరు(ఎం) : మండలంలోని అన్ని గ్రామాల్లో మోస్తారు వర్షం కురిసింది. పలు గ్రామాల్లోని ప్రధానరోడ్లు బురదమయం కావడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు.

ఆదిలాబాద్ జిల్లాలో పర్యటిస్తున్న బీబీనగర్ ఎయిమ్స్ పరిశోధనా బృందం సభ్యులు

ఆదిలాబాద్‌లో ఎయిమ్స్ వైద్యుల బృందం పర్యటన

- నవజాత శిశు మరణాల తగ్గింపే లక్ష్యం

బీబీనగర్, ఆగస్టు 31 : నవజాత శిశు మర ణాల తగ్గింపే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం చేప ట్టిన సంకల్ప్ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్రం లోని ఆదిలాబాద్ జిల్లాను ఎంపిక చేసింది. బీబీనగర్ ఎయిమ్స్ డైరెక్టర్ డాక్టర్ వికాస్ భాటియా మార్గదర్శకత్వంలో ఎయిమ్స్ పరి శోధనా బృందం శిశు మరణాలకు గల కారణా లపై అధ్యయనానికి శనివారం ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించింది. బృందం సభ్యులు అక్కడి ఎస్ఎన్‌సీయూ, సీహెచ్‌సీ, పీహెచ్‌సీని సందర్శించారు. ఆరోగ్య సంరక్షణ అధికా రులు, ఆశవర్కర్లు, ఏఎన్‌ఎంలు, వైద్యాధికా రులతో సమావేశమై చర్చించారు. అనంతరం పరిశోధనా బృందం జిల్లా కలెక్టర్‌తో పాటు వైద్యశాఖ

అధికారులతో సమావేశమై శిశు మరణా లను తగ్గించే విషయమై చర్చించారు.

యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డు ఏర్పాటు హర్షణీయం

- ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

యాదగిరిగుట్ట, ఆగస్టు 31: టీటీడీ తరహా యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డు ఏర్పాటు చేయడం హర్షణీయమని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. శనివారం పట్టణంలో మీడి యాతో మాట్లాడారు. యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డుతో స్వయం ప్రతిపత్తి, విధివిధానాలు ఉండేలా అవసరమైతే చట్ట సవరణ చేయడంతో యాదగిరిగుట్ట ఆలయం అభివృద్ధి చెందుతుందని సంతోషం వ్యక్తం చేశారు. యాదగిరిగుట్ట దేవస్థాన అభి వృద్ధికి ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసిన సీఎం రేవంత్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలి పారు. యాదగిరిగుట్ట ఆలయ విమానగోపురా నికి బంగారు తాపడం పనులను ప్రారంభిం చాలని, పెండింగ్ పనులను పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలివ్వడం శుభ పరిణామ మన్నారు.

పట్టణ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

- మున్సిపల్ చైర్మన్ వెంకటేశ్వర్లు

మాట్లాడుతున్న మున్సిపల్